# జిల్లా విద్యాశాఖాధికారి, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు వారి ఉత్తర్వులు

## ప్రస్తుతం: శ్రీమతి.సి.వి.రేణుక, ఎం.యస్సీ., బి.యిడి.,

<u>రి.క.నెం. **9839/DCR - Spl/2018.**</u> **<u>తేది. 20-11-2018.</u>**

విషయము:- పాఠశాలవిద్య – పశ్చిమ గోదావరి జిల్లా – సమాచార సాంకేతిక విభాగము – డిజిటల్ తరగతుల అమలు – సమర్ధవంతంగా నిర్వహించుటకు ఆదేశాలు – జారీ చేయుట – గురించి.

సూచిక:-
1. కమీషనర్, పాఠశాల విద్య, ఆంధ్రప్రదేశ్, అమరావతి వారి ఆదేశాలు ఆర్.సి.నెం.78/ఐటిసెల్/2016, తేది.30.04.2018 మరియు 25.10.2018.
2. జిల్లా కలెక్టర్ల కాన్ఫెరెన్స్, తేది.25.10.2018.
3. కమీషనర్, పాఠశాల విద్య, ఆంధ్రప్రదేశ్, అమరావతి వారి ఆదేశాలు, తేది.14.02.2018.
4. కమీషనర్, పాఠశాల విద్య, ఆంధ్రప్రదేశ్, అమరావతి వారి ఆదేశాలు వాట్సప్ ద్వారా, తేది.01.11.2018.

**&&&**

జిల్లాలోని అందరూ ఉప విద్యాశాఖాధికారులకు, మండల విద్యాశాఖాధికారులకు, డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, నోడల్ ఉపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు తెలియజేయునది ఏమనగా సూచిక 1 మరియు 3 లను అనుసరించి పాఠశాల విద్య కమీషనర్ వారు **డిజిటల్ తరగతులు తప్పనిసరిగా వారమునకు కనీసం 25 గంటలు మరియు నెలకు 100 గంటలు వినియోగించవలెనని ఆదేశాలు జారీ చేసియున్నారు.**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకముగా డిజిటల్ తరగతుల అమలు మరియు నిర్వహణ చేపట్టినది. అయినప్పటికి కొన్ని **పాఠశాలలలో సమర్ధవంతంగా డిజిటల్ తరగతులు నిర్వహింపబడుటలేదు.**

సూచిక 2 ను అనుసరించి గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు డిజిటల్ తరగతులు అమలు మరియు నిర్వహణను సమర్ధవంతంగా నిర్వహింపవలెనని జిల్లా కలెక్టర్ కన్ఫెరెన్స్ నందు ఆదేశించినారు.

సూచిక 4 ప్రకారం కమీషనర్, పాఠశాల విద్య, ఆంధ్రప్రదేశ్, అమరావతి వారు **డిజిటల్ తరగతులు ప్రతిరోజు తప్పనిసరిగా 4 గంటలు నిర్వహించవలెనని మరియు ప్రతిరోజు సాయంత్రం డాష్ బోర్డు నందు అప్లోడ్ చేయవలెనని ఆదేశించినారు.** ప్రతిరోజు పాఠశాలవారిగా డిజిటల్ తరగతుల వినియోగ సమయాని what's App గ్రూప్ ల ద్వారా తెలియజేస్తామని తెలియజేశారు.

**<u>డిజిటల్ తరగతులకు సంబంధించి ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు ఈ క్రింది విషయములు తప్పనిసరిగా అమలు చేయవలెను.</u>**

1. ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు వ్యక్తిగతంగా డిజిటల్ తరగతుల వినియోగం పరిశీలించవలెను.
2. రోజు వారి మరియు వారాంతపు సమీక్షలు పాఠశాల స్థాయిలోను, మండల స్థాయిలోను, డివిజన్ స్థాయిలోను నిర్వహించవలెను.
3. ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు పాఠశాలల సందర్శన సమయములో డిసిఆర్ వినియోగం గురించి సమీక్షలు నిర్వహించవలెను.
4. ప్రతి రోజు 4 గంటలు/వారమునకు కనీసం 25 గంటలు/నెలకు 100 గంటలు డిజిటల్ తరగతులు వినియోగించని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ధృడమైన సూచనలు జారీచేయవలెను.
5. డిసిఆర్ వినియోగం **ప్రభుత్వ నిబంధనల మేరా వినియోగించని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు ప్రత్యేకంగా కమీక్ష నిర్వహించి డిసిఆర్ నిబంధనల మేరకు సక్రమంగా వినియోగించునట్లు చూడవలెను. అప్పటికి సక్రమంగా వినియోగించనట్లయితే షోకాజ్ నోటీసులు జారీ చేయవలెను**

**డిజిటల్ తరగతులకు సంబంధించి పాఠశాల యొక్క ప్రధాన ఉపాధ్యాయులు మరియు సహోపాధ్యాయులు ఈ క్రింది విషయములు తప్పనిసరిగా అమలు చేయవలెను**

1. DCR పాఠశాలలో ఖచ్చితముగా **DCR టైమ్ టేబల్** ను తయారు చేసి DCR రూము నందు ప్రదర్శించవలెను.
2. DCR పాఠశాలలో DCR టైమ్ టేబల్ వారీగా రికార్డు ను వ్రాయవలెను.
3. డిసిఆర్ **ప్రొజెక్టర్ తప్పక మౌంట్ చేయించవలెను. స్క్రీన్ గోడకు బిగించి** డిసిఆర్ install చేయవలెను. దీనికి అయిన ఖర్చును అందుబాటులో ఉన్న నిధుల నుండి వినియోగించుకొనవచ్చును.
4. ప్రతిరోజు ఖచ్చితముగా **4 గంటలు** DCR ను ఉపయోగించవలెను.
5. మీరు DCR ను **online లేదా offline** లోనూ ఉపయోగించవచ్చు.
6. DCR ను **offline** లో ఉపయోగించిన యెడల **ప్రతిరోజు మధ్యాహ్నము** 1 గం. **నుండి** 2 గం. **మధ్యలో** మరియు **సాయంత్రం** 4 గం. **నుండి** 5 గం. **మధ్యలో** online **లో** update చేయవలెను. (online **లో** update చేయు విధానము www.**deowg.org** నందు కలదు)
7. DCR ను **ప్రతిరోజు** గౌరవనీయులైన **ముఖ్యమంత్రి** గారి **డాష్ బోర్డు ద్వారా నిరంతరం పర్యవేక్షింపబడుచున్నది** కావున ప్రతి పాఠశాల యొక్క DCR online విధానాన్ని పరిశీలించుచున్నారని గమనించవలయును.
8. Hon'ble CM Dashboard link (http://apdcrusage.usky.in)

**డిజిటల్ తరగతులు నిర్వహించుటలో పాఠశాల స్థాయిలో ఏమైన సమస్యలు ఉన్నట్లయితే జిల్లా ఐటిసెల్ కు తెలియజేయవలెను**

1. A. Prabhu, DCR Nodal Officer. Cell No: 7981807591; 9492918860;
2. Mail ID: dcrwestgodavari@gmail.com
3. USky Helpline No: 7330991135
4. Usky Mail ID: support@usky.in
5. DCR – ELR-BVRM Divisions – What's App group
6. DCR –KYG-TPG-TNK Divisions - What's App group

కావున జిల్లాలోని డిజిటల్ తరగతులు నిర్వహించుచున్న పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అందరూ విధిగా పై విషయములు అమలు చేయవలసినదిగా ఆదేశించడమైనది.

ఈ విషయములు ఖచ్చితంగా అమలు జరుగునట్లు జిల్లాలోని అందరూ ఉప విద్యాశాఖాధికారులు మరియు మండల విద్యాశాఖాధికారులు పర్యవేక్షించవలసినదిగా కోరడమైనది.

సం/- సి.వి.రేణుక,
జిల్లా విద్యాశాఖాధికారి
పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు.

//అసలకు నకలు//

పర్యవేక్షకులు

వరకు:

అందరు డిజిటల్ తరగతుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సంబంధిత పాఠశాలల తనిఖీ అధికారుల ద్వారా

అందరు ఉపవిద్యాశాఖాధికారులకు మరియు మండల విద్యాశాఖాధికారులకు తగు చర్య నిమిత్తం

నకలు:

ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, కాకినాడ వారికి తగు సమాచారము నిమిత్తం సమర్పించడమైనది.

కమీషనర్, ఏలూరు నగరపాలక సంస్థ,

కమీషనర్, జిల్లాలోని అన్ని పురపాలక సంఘములు.

కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు వారికి తగు సమాచారం నిమిత్తం సమర్పించడమైనది.

కమీషనర్, పాఠశాల విద్య, ఆంధ్రప్రదేశ్, అమరావతి వారికి తగు చర్య నిమిత్తం సమర్పించడమైనది.